నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 26 మే 2023

ఎంసెట్ ఫలితాలలో వాగ్దేవి జయకేతనం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఎంసెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించి జయకేతనం ఎగర వేశారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఆ విద్యార్థులను కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఫలితాలలో అగ్రికల్చర్ విభాగంలో వరుణ్ కుమార్ స్టేట్ 407 ర్యాంక్, నితిన్ స్టేట్ 3602 ర్యాంక్, అఖిల స్టేట్ 5476ర్యాంక్, చైతన్యశ్రీ స్టేట్ 7343 ర్యాంక్, అనూష స్టేట్ 8923 ర్యాంక్, ఇంజనీరింగ్ విభాగంలో సింధురెడ్డిస్టేట్ 7343 ర్యాంక్, శ్రీకరన్‌రెడ్డి స్టేట్ 7857 ర్యాంక్, సాధించినందుకు గర్వంగా ఉందని వారు అన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో కష్టపడి విజయం సాధించి ఉన్నతస్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, అకాడమీ ఇన్చార్జ్ పావని, ఎంసెట్ ఇంన్‌చార్జి షాకీర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



రేపు వందపడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభోత్సవం

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల పట్టణంలో నిర్మించిన వందపడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఈ నెల 27న ఉదయం పదిగంటలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు పి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు, మండల పార్టీ కమిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ కమిటీల నాయకులు, సింగిల్‌విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, గ్రామ రైతు విభాగం నాయకులుందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

బంగారం పిరం

- రియల్ భూములకు రెక్కలు
- రెండు వేలనోట్ల రద్దుతో వినియోగదారుల పరేషాన్
- నోట్లను నిరాకరిస్తున్న వ్యాపారులు
- ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

2016లో రూ. 500, 100 నోట్లను నల్లధనం వెలికితీయడం పేరుతో రద్దు చేశారు. క్లీన్ నోట్ విధానం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని రిజర్వుబ్యాంకు చెబుతోంది. ఎవరూ ఎన్ని చెప్పినా.. కేంద్రం, రిజర్వు బ్యాంకు తీసుకుంటున్న నిర్ణయాలు పేదలపై పెనుభారం మోపుతున్నాయి. మరో నెలరోజుల సమయంలో పెండ్లిళ్ల, శుభకార్యాలు జరుగనున్న సమయంలో రెండువేల నోట్లను ఉపసం హరించుకోవడంతో బంగారానికి రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా రెండువేల నోట్లను దాచుకున్న వారు రియల్ రంగంలో భూములను ఖరీదు చేస్తున్నారు. దీంతో జిల్లాలో అంటుబంగారు, ఇటు సాగు, రియల్ భూముల ధరలు అమాంతం పెరిగి పోతున్నాయి. పెండ్లిళ్ల పేరంటాలకు బంగారు కొనుగోలు చేయాల్సి ఉంది. కొంతమంది వినియోగదారులు రూ. 2వేల నోట్లుకల్గిన వారు బ్యాంకుల్లో మార్చుకో వడం కంటే.. బంగారు కొనుగోలు చేయడం కోసమే మొగ్గు చూపుతున్నారు. ఉండే పెద్దనోట్లు ఉండాలి లేదంటే బంగారు లేక భూములను ఖరీదు చేయాలని కోరు కుంటున్నారు. రెండు వేలనోట్ల ఉపసంహరణ తర్వాత చాలామంది బంగారు కొనుగోలు చేయడానికి ఉత్సాహం చూయిస్తున్నారు. అయితే కొనుగోలు చేయ డంలో ఎవరికీ అశ్చర్యం లేదు. రెండు వేల నోట్లతో బంగారు కొనుగోలు చేయడానికి వెళ్లిన వారికి తులం రూ. 67 వేలకు పైగానే అమ్ముతున్నారు. సాధారణంగా బంగారు ధర 62,300లుగా ఉంది. అయితే రెండు వేల నోట్ల పుణ్యమా అని ధరలు అమాంతం పెరిగాయి. రైతులు, చిన్నవ్యాపారులు దాచుకున్నా రెండు వేల నోట్లతో అధిక ధరలతో ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. మిత్తి లేకుండా దాచుకున్న డబ్బులు ఇంత నష్టం కల్గిస్తాయని ఎవరూ.. ఊహించలేదు. దీంతో ధర ఎంతాయినా.. పెండ్లిళ్ల, శుభకార్యాలకు తీసుకునే బంగారం ఫిరం కావడంతో వినియోగదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాగు, రియల్ భూములు సైతం

ఉమ్మడి జిల్లాలో రియల్ ఎస్టేట్, సాగు భూములకు రెక్కలు వచ్చాయి. దాచుకున్న డబ్బులు ఇక చెల్లు బాటు కావన్న ఆందోళనతో కొంతమంది వినియోగదారులు డబ్బులను రియల్‌ఎస్టేట్‌లో పెడుతున్నారు. దీంతో రియల్ వ్యాపారులు రేట్లను అమాంతం పెంచారు. మొన్నటి వరకు గజం రూ. పది వేలు ఉండగా ఇప్పుడు రూ. 15 వేలకు పెరిగింది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. దాచుకున్న రెండు వేల నోట్లను ఇప్పుడు పెట్టుబడిగా మార్చి వ్యాపారాలతో పాటు స్థిరాస్థిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో పేదలు, సామాన్యులు ఇటు బంగారం అటు రియల్ ఎస్టేట్ భూములను కొనుగోలు చేసే స్థితిలో లేరు.



రెండు వేల నోట్ల రద్దుతో పేదలకే కష్టాలు



కేంద్రంలో బీజేపీ కనుసైగలో ఉండే రిజర్వు బ్యాంకును ఉపసంహరంచుకు న్న రెండు వేలనోట్లతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే బంగారు, భూములపై ప్రభావం పడింది. దాచుకున్న డబ్బును తెల్లధనంగా మార్చడానికి వ్యాపారులు ముందుకు వస్తున్నారు. దీంతో బంగారు, భూముల ధరలు పెరిగి సామాన్యుల నడ్డి విరిగేలా మారింది.

– సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, మహబూబ్‌నగర్ జిల్లా

ఎంసెట్ ఫలితాల్లో రిషీ ప్రభంజనం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదలైనా ఎంసెట్ 2023 ఫలితాలలో రిషీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల గౌరవ సలహాదారు వెంకటయ్య తెలిపారు. గురు వారం విద్యార్థులను కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బైపీసీ విభాగంలో సి మౌర్య 349, ఎస్ విక్రుతి తేజస్ 382 కే శివకు మార్442, ఎస్ యుగంధర్ యాదవ్ 626, భానురేఖ 9501 ర్యాంకులతో ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. బైపీసీ విభాగంలో ఐదు వేల లోపు ర్యాంక్‌లు వచ్చిన విద్యార్థులు 47మంది తమ కళాశాల చెందిన వారేనని వారు తెలిపారు. ఎంపీసీ విభాగంలో కౌశిక్‌యాదవ్ 115 జే శ్రీనివాస్ 1314 వరప్రసాద్ రెడ్డి, 1783 ర్యాంకులు సాధించాలని తెలిపారు. 5వేల లోపు ర్యాంకులు వచ్చిన వారు 16 మంది విద్యార్థులు ఉన్నారని పదివేలలోపు వచ్చిన వారు 38మంది విద్యార్థులు తమ కళాశాలకు చెందిన వారని తెలిపారు. ఇదే పట్టుదలతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల దీన్‌భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- రాష్ట్ర నాయకులు జితేందర్



నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మండలం పరిధిలోని సింగోటంలో గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణతరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు జితేందర్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఉన్నత విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం శరవేగంగా ప్రైవేటీకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు గ్లోబల్ యూనివర్సిటీలను ఆహ్వానించడం హేయమైన చర్య అన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ సంపన్న వర్గాలకే చదువులు అన్న మాదిరిగా పాలకుల తీరు ఉందన్నారు. ప్రపంచంలోని టాప్ వంద యూనివర్సిటీలు భారతదేశానికి రావాలని కోరారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తరగతుల్లోని పేదలకు చదువుకునే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హిందుత్వ భావజాలాన్ని విద్యార్థుల మెదడులో చూపించేందుకు ఈ కుట్రపూరిత విధానాన్ని పరిచయం చేస్తున్నారని తక్షణమే నూతన విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ, నాయకులు లక్ష్మణ్, భైరవ, రవి తదితరులు పాల్గొన్నారు.

పండుగలా నిర్వహించాలి

- డీపీవో వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ -మిడ్జిల్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఉత్సావాలు ఊరూరా పండుగలా నిర్వహించాలని డీపీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశంలో ఏర్పాటు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుంచి నిర్వహిస్తున్న దశాబ్ద ఉత్సవాలను గ్రామ గ్రామాన ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కలుపుకొని ఘనంగా నిర్వహించాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్రమబద్ధీకరణకు కృషిచేసిన డీపీవో సేవలు మరువ లేనివని పంచాయతీ కార్యదర్శి సంఘం మండల అధ్యక్షుడు ఇమాన్ అన్నారు. ఈ సందర్భంగా డీపీవో వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, ఎంపీవో అనురాధ పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్, వెంకటేష్, మధు కుమార్, రాజశ్రీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చ్ బహిరంగ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ -మిడ్జిల్

సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు మహిళలు తరలి వెళ్లారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

మండలంలోని మోత్కులకుంటా తండా గ్రామ పంచాయతీలోని మర్రిబాయి తండాకి చెందిన కేతవత్ లక్ష్మణ్ నాయక్ కూతురు శిరీష వివాహానికి రూ. పది వేలు పార్టీ యువనేత చించోడ్ అభిమాన్యురెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవినాయక్, వార్డు మెంబెర్స్ బాలీశ్వర్, శ్రీను, మాజీ సర్పంచ్ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం

నవ తెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎంపీపీ సుదర్శన్ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి శాలువాతో సన్మానించారు. మండలం నుంచి జిల్లా స్థాయికి ఎంపికై లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనా మండల కేంద్రా నికి చెందిన అఖిల వంద మీటర్ రన్నింగ్ ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనా మల్లాపూర్ గ్రామానికి చెందిన పౌర్ణమి వంద మీటర్ రన్నింగ్‌లో రజత పథకం సాధించిన దోనూర్ గ్రామానికి చెందిన రమాకాంత్‌రెడ్డిలను అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో గెలుపొంది గ్రామానికి మండలానికి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాలు, ఎంపీడీవో సాయిలక్ష్మి, పరుషరాములు, రాము, వెలుగు సీసీ యాదమ్మ, నాయకులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విచారణ వేగవంతం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

రైతులు పండించిన వరి ధాన్యం సేకరణలో శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్ మిల్ యజమాని తీరు మారకపోవడంతో జిల్లా అధికారులు విచారణ వేగవంతం చేశారు. వరి ధాన్యం సేకరణలో రైతులు పండించిన పంటను క్వింటాలకు 6 కిలోలు తరుగు తీస్తున్న శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్‌మిల్ పై జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జీ నరసింహులు, రైతులు గురువారం జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. వరి ధాన్యం కొనుగోలులో శ్రీ లక్ష్మీ బాలాజీ రైస్ మిల్ యజమాని అశోక్ ఇష్టానుసారంగా ధాన్యం క్వింటాల్ 6 కిలోలు తరుగు తీసి రైతులకు లక్షలలో రైతు సంఘం నాయకులు ఫిర్యాదు మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఆదిత్య గౌడ్ సంబంధిత విచారణ చేసిన అనంతరం తాత్కాలికంగా రైస్ మిల్‌కు ధాన్యం నిలిపివేశారు. దీంతో అంత తాను ఇష్టనుసారంగా రాత్రికి రాత్రి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం సేకరించినట్లు పాలు గ్రామాల రైతులు ఆరోపించారు. దీంతో గురువారం పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులతో మండల తాసిల్దార్ కార్యాలయంలో విచారణ సాగించారు. జిల్లా రైతు సంఘం నాయకులు, రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైస్ మిల్ యజమానికి శోకజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారులు డీఎస్ఓ బాలరాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,ఎన్ఫోర్స్మెంట్ డిటిలు ఆదిత్య గౌడ్, బాల ప్రసాద్, యూసుఫ్, మండల వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి, మండల డిప్యూటి తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జీ నరసింహులు, రైతు సంఘం సభ్యుడు రాజు పాల్గొన్నారు.



బీజేపీ విధానాలతో నష్టపోయింది కార్మికులే

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలతో తీవ్రంగా కార్మికులు నష్టపోయారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి ఆరోపించారు. గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేట్ విధానాలు మతోన్మాద చర్యల ప్రమాదాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ బీజేపీ అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలతో అన్నిరంగాల ప్రజానీకంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. మతోన్మాద చర్యతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురైందని, కులం పేరుతో ప్రాంతం పేరుతో విభజించు పాలించని రకంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఎన్నో రేట్లు పెరిగాయని, కార్మికులకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు చేస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుచేస్తుందని, స్కీంవర్కర్లపై దాడిచేస్తుందని ఆశాఅంగన్వాడీ వీవోఏలు గ్రామపంచాయతీ మున్సిపల్ హమాలీలు భవన నిర్మాణ కార్మికులు తదితర సంఘటిత అసంఘటిత రంగాలపై బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడి దాడులకు పాల్ప డుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా సమైక్యంగా కార్మిక వర్గం మొత్తం పోరాటాలకు సిద్ధం కావాలని రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందులో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో కార్మికులు రోజురోజుకు నిరుపేదలుగా మారుతున్నారన్నారు. స్కీం వర్కర్లను, ప్రైవేటీకరించాలని ఇప్పటికే ప్రభుత్వం పూనుకుందని ఆయన విమర్శించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ.. రాబోయే కాలంలో విస్తృతంగా కార్మిక పోరాటాలు చేయాలన్నారు. ఈ నెల 30న సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరణలు నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై భవనిర్మాణ కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి కురుమూర్తి, తెలుగు సత్తయ్య, వరదగాలన్న, వేణుగోపాల్, తిరుమలయ్య, గోనెల రాములు, రమేష్, పుష్పలత, సరోజ, వరదలక్ష్మయ్య, ఎర్ర వెంకటయ్య, గౌసియాబేగం, మంజుల, గోనెల రాజు, వెంకటేష్‌గౌడ్, నారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి : ఎంపీపీ



నవతెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. శుక్రవారం మండలంలో దాదాపు రూ. 35 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నట్లు వారు తెలిపారు. సీసీ రోడ్ల శంకుస్థాపన పనులకు మండల ప్రజాప్రతినిధులు విధిగా హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. నియోజక వర్గంలోని మండలంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టితో అభివృద్ధిపనులు చేయను న్నట్లు వారు తెలిపారు. మండలాన్ని నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నిరంతర పాటుపడుతున్నారని వారు అన్నారు.

ఈదురు గాలులకు కూలిన రేకులు

నవ తెలంగాణ- వెల్దండ

మండలంలో బుధవారం విసిన ఈదురు గాలులు భారీ వర్షాల కారణంగా మండలంలోని పలుచోట్ల రేకుల మిద్దెలు కూలిపోయాయి. ప్రధానంగా మండల పరిధిలోని బొల్లంపల్లిలో చొప్పరి బాలస్వామి కి చెందిన రేకుల మిద్దె రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఇంటి మీద ఉన్న రేకులు కులిపోయాయి. పలుచోట్ల పశువుల షెడ్ల రేకులు గాలులకు కూలి సమీపంలో పడిపోయాయి. కాల వర్షం కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభు త్వ పరంగా ఆదుకోవాలని పలువురు మండల వాసులు కోరుతున్నారు.



బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

నవతెలంగాణ- గండీడ్


మండల పరిధిలో నిజక్లపల్లి గ్రామంలోగురువారం నాగదేవతల, నూతనబొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్నారు. 30 వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కాంతమ్మ, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు

నవతెలంగాణ-గండీడ్

ఇప్పటికే వడగళ్ల వర్షాలతో దిగుబడిరాక అల్లాడుతున్న రైతులను రైస్‌మిల్లర్లు దోపిడీకి గురి చేస్తున్నారు. వర్షాలకు తడిచిన, మొలకెత్తిన కోతలు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వం సూచించిన క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్ల ద్వారా కొను గోలు చేసిన ధాన్యాన్ని బస్తాకు 41కిలో 250గ్రాములు తూకం చేసి, తూర్పు పట్టిన ధాన్యాన్ని పెద్దవార్వాల్ సెంటర్ నుంచి శ్రీ బాలాజీ రైస్‌మిల్ ఇబ్రహీంబాద్‌కు ఇప్పటివరకు ఐదులారీలను పంపించామని నిర్వా హకులు తెలిపారు. ప్రతి ట్రక్కునుంచి 8నుంచి పది క్వింటాళ్ల వరకు తరుగు పేరుతో రైతులను నిండా ముంచుతున్నారని రైతులు వాపోతున్నారు. ఈ నెల 19న లారీలో 810 బస్తాలగాను 324 క్వింటాళ్ల ధాన్యాన్ని పంపించామని, తరుగు పేరుతో బస్తాకు కిలో చొప్పున 8 క్వింటాల ధా న్యాన్ని కట్ చేసి, 790 బస్తాలుగా 316 క్వింటాలుగా ట్రక్ షీట్ మార్చి ఇచ్చారని, ధాన్యాన్ని కామన్ గ్రేడ్‌గా నిర్ణయించారని, వేయింగ్ బ్రిడ్జిలో 331.90 కిలోలు తూకం రాగా, సెంటర్లలో ప్రభుత్వం నిర్ణయించిన 40కిలోల 700 గ్రాములకు 329.67 కిలోల తుకం రావాలి కానీ 331.90 కిలోల తూకం వచ్చిందన్నారు. మిల్లు యాజమాన్యం పదిక్వింటాళ్ల కట్ చేసి 316 క్వింటాళ్లుగా ట్రక్ షీట్ ఇచ్చారని, ఒక్కొక్క లారీ వెంబడి 20వేల పైబడి నష్టాన్ని భరించాల్సి వస్తుందని రైతు కృష్ణయ్య ఆవేదం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీ బాలాజీ రైస్‌మిల్‌కు ధాన్యాన్ని నిలిపివేసిన గతంలో పంపించిన లారీలకు తరుగు లేకుండా వేయింగ్ తూకం ప్రకారమే షీట్‌ఇచ్చే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని వారు కోరారు.



సుశ్రుత ప్రజా వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో పేదలకు నిరంతరం వైద్యసేవలు అందిస్తున్న సుశ్రుత ప్రజా వైద్యశాలలో గురువారం అరుదైన శాస్త్ర చికిత్స చేశారు. భూత్పూర్ మండలం కర్వెనకి చెందిన శివరా ములు భీమమ్మగారి కూతురు (12) శృతి కడుపులో దాదాపు 4 కేజీల కణతితో సుశ్రుత ప్రజా వైద్యశాలకు వచ్చారని డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. దాన్ని ఎక్స్ట్రా హెపటిక్ పోర్టల్ హైపర్ టెన్షన్ విత్ హైపర్ స్ప్లీనిజం అనే అత్యంత అరుదైన జబ్బుగావైద్యులు నిర్ధారించుకున్నట్లు వారు తెలిపారు. దీనివలన ఈ పాప రక్తంలో రక్తకణాలు పూర్తిగా తగ్గిపోయి అన్న వాహికలో (ఈసో పాగస్)లో రక్తనాళాలు ఉబ్బినస్థితిలో ఉన్నాయి. ఈ పాపకు డాక్టర్ సురేష్ (సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్) డాక్టర్ శ్రీనివాసరావు కలిసి స్ప్లీన్‌ను తొలగించి అరుదైన స్ప్లీనో రీనల్ షంట్ అనే శస్త్రచికిత్స చేసినట్లు వివరించారు. ప్రస్తుతంపాప ఆరోగ్యంగా కోలుకుంటుందని తెలిపారు.

ఎంసెట్‌లో విద్యార్థినుల ప్రతిభ

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు ఎంసెట్ పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. అగ్రికల్చర్ మెడికల్ స్ట్రీమ్ విభాగంలో కళాశాలకు చెందిన రిజ్వాన 64.11 మార్కులతో 18886 ర్యాంకు ప్రియా ఏంజెల్ 63.83 మార్కులతో 19159 ర్యాంకు, శృతి 62.94 మార్కులతో 20083 ర్యాంక్‌లు సాధించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో ఓనిసా 56.22 మార్కులతో 33 801ర్యాంక్, ఆయేషా సిద్ధికి 54.98 మార్కులతో 38,065 ర్యాంకు సాధించారని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి బి రాజేశ్వరి తెలిపారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తమ విద్యార్థులు నిరూపించారని ఆమె అభినందించారు. అలాగే ఆర్ఎల్ సీ. హవీలా రాజీ, విజిలెన్స్ అధికారులు ఎండీ జమీర్ ఖాన్, ఎండీ మహబూబ్ అలంఖాన్, కళాశాల ప్రిన్సిపల్ అర్ష కాతుమ్ విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

- వ్యవసాయ అధికారి మంజుల

నవ తెలంగాణ- వెల్దండ

ఖరీఫ్ సీజన్లో రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలు సంబంధిత డీలర్లు అందించడంతోనేవారు అధిక దిగుబడును పొందగలుగుతారని మండల వ్యవసాయ శాఖ అధికారి మంజుల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన, ఎరువుల, పురుగుల మందుల డీలర్లకు వ్యవసాయ, శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలుకొ నుగోలు చేసిన రైతుల సంతకాలు బిల్లు పైన తీసుకొని ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ నందు స్టాకు వివరాల నమోదు తప్పనిసరిగా చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ఎస్ఐ శ్రీనివాసులు, మండలంలోని అన్ని గ్రామాల డీలర్లు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక



ఆత్మకూరు : అమరచింత మండలంలోని మిట్ట నందిమల్ల గ్రామంలో గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో 20 మంది గ్రామ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.ఎమ్మెల్యే వారికీపార్టీ కండువా కప్పి ఆహ్వాని ంచారు. ఈ సంద ర్భంగా కొత్తగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్ర మాలు,అభివృద్ధి కార్యక్ర మాలలో ఎంతగానో ఆకర్షించాయని అన్నారు. అభివృద్ధిలో మేము కూడా భాగస్వామి కావాలని పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్,అమరచింత మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రఫీ, జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు..

కార్మికుల ఐక్యతను కాపాడుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్





వనపర్తి : కార్మిక వర్గ ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక, వామపక్ష వర్గాలపై ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవన్ లో సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా గురువారం సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు అధ్యక్షతన సెమి నార్ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ పాల్గొని ప్రసంగించారు. కార్మిక వర్గ ఐక్యతకు తూట్లు పొడుస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తెసున్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని 2013లో యూపీఏ 2 ప్రభుత్వం ఇండియన్ లేబర్ కాన్ఫ రెన్స్45 వ సమావేశంలో అంగన్వాడీ ,ఆశా, మధ్యాహ్నం భోజనం తదితర స్కీముల్లో పనిచేసే కార్మికు లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనాలు ఇవ్వాలని తీర్మానాలు చేసిన 2014 నుంచి అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వారిని పక్కన పెట్టిందని, అదేవిధంగా ధరలు విపరీతంగా పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ఆరు లక్షల కోట్లకు తెగ నమ్మేందుకు సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయకుండా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని మైనార్టీల పైన దళితులపైన దాడులు దౌర్జన్యాలు చేస్తుం దని, భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని ఉన్మా దుపు చర్యలు చేపడుతుందని, భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి 3000 సంవత్సరాల నాటి మను ధర్మ శాస్త్రాన్ని ప్రాచీన భారత రాజ్యాంగం అని ముందుకు తెచ్చేందుకు సిద్ధమైందని విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వంగా జీవించే భారతదేశంలో హిందూ ఉన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని మతాన్ని రాజకీయాలతో ముడివేసి ఓట్ల కోసం తాపత్రయ పడుతుందని విమర్శించారు . బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మసీదులు కూల్చండి, దాంట్లో శివలింగం వస్తే మాకు ఇవ్వండి.. శవం వస్తే మీరు తెసుకోండి అని రెచ్చగొడుతు న్నారన్నారు . దీనికి వ్యతిరేకంగా పోరాడాలని బీజేపీ కార్పొరేటు విధానాలు, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో సీఐ టీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ ఐ.కె.పీ.వీ.ఓ.ఏ సమస్యలు పరిష్కారం చేసి సమ్మె విరమించాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా కోశాధికారి శారద, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్,సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్. రాములు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్య క్షులు బీ. కవిత, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దేవమ్మ ఇందిరా ,ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు శాంతయ్య , దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ జోన్లుగా గుర్తిస్తూ .. ఉత్తర్వులు జారీ



వనపర్తి రూరల్ : ప్రభుత్వ జీవో నెంబర్ 77 విడుదల చేస్తూ రాంనగర్ కాలనీ , మెట్టుపల్లి, చిట్యాల రోడ్లను ఇండస్ట్రీలో నుండి రెసిడెన్షియల్ జోన్లుగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వాకిటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల స్వార్థ ప్రయోజనాల కోసం వనపర్తి పట్టణానికి ఆనుకొని ఉన్న రాంనగర్ కాలనీ , మెట్టుపల్లి, చిట్యాల రోడ్డు ప్రదేశాలను ఇండస్ట్రీ ఏరియా జోన్లుగా చూపిస్తూ తీసుకున్న నిర్ణయం వనపర్తి ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మంత్రికి నిరంజన్ రెడ్డికి లెటర్ ఇవ్వడం జరిగిందని, దీనికి స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనేకమార్లు డీఎం ఏ సత్యనారాయణ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో చర్చించి ఈ ఉత్తర్వులు వెలువడినరీ రిత్య స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ శ్రీధర్ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంత్రి చిన్నారెడ్డి తన అనుణాయులకు వ్యక్తిగత ప్రయోజనాలు చేకూర్చుటకు బండారు నగర్ లోని థియేటర్ పర్మిషన్కు రెసిడెన్సి లేరుగా చూపుతూ స్పెషల్ ఆఫీసర్ క్రీడలో కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నరసింగాయపల్లి రోడ్డు లోని ఒక మిల్లుకు తన అనుచరుడు కి మేలు చేయడానికి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ జోన్ గా చిత్రీకరించారని తద్వారా అక్కడ పేద ప్రజలు భూములు ప్లాట్లు వేసుకోవడానికి ఇబ్బందిగా మారి అనేక ఇబ్బందులు పడ్డారని ఈ సమస్య పరిష్కారం కోసం మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించి ఈ జీవో తెచ్చారని దీని ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఇంటి పర్మిషన్లు రావడంలో సులభతరమైందని తెలిపారు. వారికి లోన్లు రావడంతో పాటు మున్సిపల్ ఆదాయాన్ని కూడా 10 నుంచి 15 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు పారిశ్రామిక జోన్ కింద ఉండడంతో స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇకనుంచి ఆ సమస్య ఉండదని పేర్కొన్నారు. 15 ఏళ్ల క్రితం పట్టణానికి దగ్గరగా ఉన్నాయన్న సాకుతో పారిశ్రామిక జోన్ గా గుర్తించారని, దీంతో ప్లాట్లు కొన్న వారికి ఇళ్ల కట్టుకోవడానికి, లోన్లకు, ఇంటి పర్మిషన్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని వారన్నారు. ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి ఎట్టకేలకు రెసిడెన్షియల్ జోన్లుగా గుర్తిస్తూ జీఓ నంబర్ 77 విడుదల చేసిన మున్సిపల్ శాఖ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. దీని ద్వారా ప్రజలుఇబ్బందులు తొలగిపోవడంతో సామాన్య ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. ఈ ప్రాంతాలను రెసిడెన్షియల్ జోన్ గా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఉంగరం తిరుమల్, నందిమల్ల సుబ్బు , తిరుపతయ్య , యూకే శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



ఊట్కూర్ : 'కంటివెలుగు' శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కాళప్ప సూచించారు. గురువారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటివెలుగు శిబిరానికి రోజూ ఎంత మంది వస్తున్నారనే..అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 18ఏళ్లు పైబడిన వారు కంటివెలుగు శిబిరంలో కంటిపరీక్షలు నిర్వహించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమంగళ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోనె సల్మాన్ రాజాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి



వనపర్తి రూరల్ : తెలంగాణలోని క్రైస్తవుల సమస్యలను ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నటువంటి తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సల్మాన్ రాజాకు క్రిస్టియన్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వనపర్తి జిల్లా పాస్టర్స్ ప్రెసిడెంట్ రెవరెండ్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ



వనపర్తి రూరల్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ కోరారు. గురువారం వనపర్తి పట్ట ణంలోని త్రివేణి కళాశాల ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు 2004 లో రద్దు చేసిన నాటి నుంచి విద్యా, ఉద్యో గాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతి పదికన 12శాతం విద్యా ఉద్యోగ అవకాశాలు మాది గ, ఉప కులాలకు రావాలని, అందుకోసం కేంద్ర ప్రభుత్వం జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఆధారంగా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించారని, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభు త్వానికి పంపించిందని, కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా సమస్య పెండింగ్ లో నె ఉంచడం విడ్డూ రంగా ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టడానికి చొరవ చూపాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృ త్వంలో జులై నెలలో లక్షలాది మంది మాదిగలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా మాదిగల ప్రభంజనాన్ని దేశానికి చూపెడతామని అన్నారు. మాదిగ ప్రజలను మేల్కొపడం కోసం జూన్ 2 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాలో బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నామని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీక రణ ఉద్యమం చాలా కీలక దశకు చేరిన సమ యంలో రాజకీయలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. మరొక్కసారి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమా నికి మద్దతు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ విజయవంతం కోసం 50 రోజుల కార్యాచరణతో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి , ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము కేశవ్ , ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయ కురాలు సువార్త , ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల నాగరాజు పరశురాం ,బాబు , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ రేవంత్‌రెడ్డి

- జిల్లా అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్



కొత్తకోట : గొల్ల కురుమల జోలికొస్తే ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్ అన్నారు. గొల్ల కురుమలు గాంధీభవన్ ముట్టడి సందర్భంగా 44వ జాతీయ రహదారిలోని కొత్తకోట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర పశు సంరక్షణ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గొల్ల కురుమల కులవృత్తులపై విమర్శించడం చేతగానితనమని ఆయన విమర్శించారు.నీతి నిజాయితీ తో పాటు పాలు పెరుగు. సంచార జీవనం సాగిస్తున్న గొల్ల కురుమలను విమర్శించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ మంత్రి యాదవ నాయకుడు కాబట్టి మీ అహంకార ధరణితో మాట్లాడడం పద్ధతేనా అని ఆయన ప్రశ్నించారు. శ్రీకృష్ణ భగవంతుని కాలం నుంచే గొల్ల కురుమలు ఆవులు పశు వుల పేడ పిసికాడంతోపాటు స్వచ్ఛమైన పెరుగు నెయ్యి పాలు పిసకడమే మా కుల వృత్తి చరిత్రను రేవంత్‌రెడ్డి తెలుసుకొని అసమర్థత కాంగ్రెస్ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. వనపర్తి జిల్లా నుంచి పెద్ద ఎత్తున భారీ కాన్వాయ్ తో గాంధీభవన్ ముట్టడికి గొల్ల కురుమ యాదవులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండెం నాగన్న యాదవ్, అలివేల గోపాల్, మాజీ సర్పంచ్ విష్ణు యాదవ్, మాజీ ఎంపీటీసీ ముంత సత్యం యాదవ్, కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్ శంకర్ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం డైరెక్టర్ లు కొల్లంపల్లి యాదవ్, నాగేంద్రం, తిరుమల్, భగవంతు, అప్పయ్య పల్లి యాదవ గ్రామ అధ్యక్షులు రాములు, జంగ మ్మాయిపల్లి యాదవ గ్రామ అధ్యక్షుడు జబ్బు శ్రీను, రాజపేట యాదవ సంఘం అధ్యక్షులు తిరుపతయ్య, గున్నయ్య, భగవంతు, కొత్తకోట బాల కొండయ్య యా దవ్, పాలెం మాజీ ఉపసర్పంచ్ జయ రాములు, మదనాపురం మండలం గోవిందా హళ్ళి గ్రామయాదవ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతయ్య, హమాలీ సంఘం నాయకులు యాదయ్య,వెంకటేష్ పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌ను .. సద్వినియోగం చేసుకోవాలి



ఊట్కూర్ : హెల్త్ క్యాంప్ భవన నిర్మాణ రంగం కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ నయూం అన్నారు. మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ చెకప్ క్యాంప్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు భవన నిర్మాణ రంగ కార్మికులకు దాదాపు 50 రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని మూడో వార్డు లో అనారోగ్యంతో జక్కుల సుజాత మృతి చెందింది . ఈ విషయాన్ని టీఎం ఆర్ యువసేన నాయకులు తూడి మెగా రెడ్డి కి సమాచారం అందించారు. వెంటనే ఆయన స్పందించి మనస్తాపం చెంది సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కింద రూ.5000 వేల వనపర్తి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణకు అందజేశారు. దీంతో వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్ , టీఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతి యాదవ్ , వాకిటి బాలరాజు , కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు తపాలా శాఖ నుంచి వేతనం పొందే అవకాశం

వనపర్తి రూరల్ : తమ వేతనాలు తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలకు పోస్టల్ శాఖ తీపి కబురు అందించింది. ఇప్పటినుంచి పనిచేసే చోటనే తపాలా శాఖలోనే ఉపాధి హామీ కూలీల వేతనాలు పొందవచ్చని పోస్టల్ సూపరింటెండెంట్ దేవినేని సిద్ధార్థ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే కూలీలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో వారి వేతనాలు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను అధిగమించేందుకు పోస్టల్ శాఖ మార్గం సుగమం చేసిందని మన డివిజన్లో 437 పోస్ట్ ఆఫీస్ లు ఉన్నాయని, ఉపాధి కూలీలకు ఉపయోగపడే సేవింగ్ ఐపీపీబీ ఖాతాలు తెరుచుకొనుటకు అన్ని పోస్ట్ ఆఫీస్ లలో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ పోస్టల్ ఖాతాలు తీసుకుంటే పనిచేసే చోటనే వేతనాలు పొదవచ్చునని ఈ అవకాశాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీపీ భవవ నిర్మాణానికి భూమిపూజ



ఆత్మకూరు : అమరచింత మండలంలోని చిన్న కదుమూరు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరమ్మ ,జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, ఎస్.ఏ. రాజు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ నిర్మాణ పనులను పూర్తిచేయాలి : సీపీఐ



ఆత్మకూరు : అమరచింత మునిసిపాలిటీలోని నాలుగో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో వార్డులో మంజూరైన సీసీ రోడ్ రెండు నెలల క్రితం వేస్తామని చెప్పి చదును చేసి వదిలేసారని, నాలుగో వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ నుంచి గెలిచి అభివృద్ధి పనులు జరుగుతాయని అధికార పార్టీలోకి మారడం జరిగిందని పేర్కొన్నారు.కానీ పనులు మాత్రం కావడం లేదని విమర్శించారు. వెంటనే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. లేనిచో వార్డు ప్రజలను సమీకరించి పెద్దమొత్తంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, సహాయ కార్యదర్శి శ్యాంసుందర్, ఏఐవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుతుబ్, దళిత హక్కుల పోరాటా సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్ ,నాయకులు ఎర్రన్న , ఇజ్రాయిల్, సౌలు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చు

- తాహసీల్దార్ షేక్‌చాంద్



ఆత్మకూరు : విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చు అని తాహసీల్దార్ షేక్‌చాంద్ అన్నారు. గురువారం అమరచింత మండల కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో 10 కి 10 గ్రేడింగ్ సాధించిన తోకలి అశ్విత తండ్రి తోకలు సూరి విద్యార్థినినీ తాహసీల్దార్ షేక్ చాంద్ పాషా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చని ఆయన పేర్కొన్నారు. అమరచింత పట్టణంలో విజేత హైస్కూల్ విద్యను అభ్యసిస్తున్న విలేకరి సురేందర్ మంజుల దంపతుల కుమార్తె తోకలి అశ్విత పదికి పది గ్రేడ్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ కలంపాష మాట్లాడుతూ పదికి పది గ్రేడింగ్ సాధించిన విద్యార్థినికి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసీల్దార్ అనురాధ ,ఎల క్ట్రికల్ సబ్ ఇంజినీర్ సనాబేగం, విజేత పాఠశాల కరస్పాండెంట్ జీ. లక్ష్మీనా రాయణ ,ము ని, రవి, చంద్రుడు,అర్జున్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడికి ఆర్థికసాయం



పెద్దమందడి : మండల కేంద్రానికి చెందిన సలీం అనే చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసు కున్న తోటి మిత్రులు ఆయనను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మండలకేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణయ్య, దొడ గుంటపల్లికి చెందిన కొర్రపాటి సుదర్శన్, గొల్ల గోవిందు బాలరాజు మరి కొం దరు కలిసి తమకు తోచినంత పోగు చేసి రూ.25 వేల, క్వింటాల్ బియ్యం, ఉల్లిగడ్డ సంచి నగదును గురువారం సలీం ఇంటికి వెళ్లి అందజేశారు. పెద్ద మందడి జెడ్పీ హైస్కూల్లో 1990-1991 బ్యాచ్ పదవ తరగతికి చెందిన మిత్రులు ఈ ఆర్థిక సాయంలో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్ర మంలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ వెంకట్ రెడ్డి,శివ,అర్జున్, తాజ్, యుగంధర్ రెడ్డి,పురేందర్ రెడ్డి, నాగిరెడ్డి, శేషు, సుమతి,ఖాజా, బూరయ్య, నరేష్, బాలరాజ్, భీమన గౌడు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

• అదనపు కలెక్టర్ మోతిలాల్



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

వరి కొనుగోలు కేంద్రాలలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. మండలంలోని చంద్రకల్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వరికొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని తూర్పారబట్టి తేమ శాతాన్ని పరిశీలించి అధికారులు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. చంద్రకల్‌లో ఏఈవో లేకపోవడంతో అధనపు కలెక్టర్ మోతిలాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సంచుల్లో ఉన్న వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించా రు. సంచుల్లో నింపిన వరి ధాన్యంలో తాలు, తేమతో కూడిన వారి ధాన్యం ఉండడంతో తానే స్వయంగా తూర్పారాబట్టి పాలు ఉన్న ధాన్యాన్ని అధికా రులకు చూయించారు. దీంతో పాటు తేమ ఉందని ఇట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో అధికారులకు రైస్ మిల్లులకు మధ్యన తేడా వస్తుందని, దీంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అంతేకాక వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తేమ శాతాన్ని రికార్డు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. తప్పనిసరిగా వరి కొను కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఉండాలని జిల్లా అధికారి వెంక టేశ్వర్లతో మాట్లాడిఏఈఓలను కేంద్రం వద్ద ఉండే లా చూడాలని ఆదేశించారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ఉప్పునుంతల: మండలంలోని గురువారం దాసర్లపల్లి, జప్తి సదగోడు, మరిపల్లి, వెల్టూరు, పెనిమిళ్ల, రాయిచెడు, గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తూ సంక్షేమ ప్రభుత్వంగా పేరుగాంచిందని, సంక్షేమ పథకాలకు ఏ లోటూ రాకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ పేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుం దన్నారు. పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందంటే సీఎం కేసీఆర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్రావు, సర్పంచుల సంఘం ప్రెసిడెంట్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

• 39వ రోజుకుచేరుకున్న నిరవధిక సమ్మె



నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఏలను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు గురువారం 39వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. 18సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని అయినా వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ, రజిత సైదమ్మ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కల్గిస్తే చర్యలు తప్పవు



నవ తెలంగాణ - వంగూరు

వరి ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్ల యజమాన్యం కుమ్మకై రైతులను మోసం చేస్తూ ఇబ్బందులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రాజు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని గేటు సమీపంలో ఉన్న వెంకటేశ్వర బాయిల్‌మిల్లును సందర్శించి తనిఖీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులను నట్టేట్ల ముంచుతూ పదికిలోల తరువు తీస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలు మరలా పునరావృతమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రైతులు మోసానికి గురైనట్లయితే రైతులు ఎవరూ కూడా భయపడకుండా తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన నిరంజన్ అనే వ్యక్తి గత తొమ్మిది రోజుల క్రితం చేపడ వేటకు వెళ్లి అకాల మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు మాజీ మంత్రి జూపల్లి ప్రధాన సురుడైన పెద్దపల్లి మాజీ ఎంపీటీసీ దండు నరసింహకు తెలపగా ఆయన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందిం చి మృతి చెందిన కు టుంబానికి రూ. 5 వేలు 50 కేజీల బియ్యాన్ని అందిం చాల్సిందిగా ఎంపీటీసీ దండు నరసింహకు ఆదేశించారు. మాజీ మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు గురువారం గ్రామస్తులు బాధిత కుటుంబానికి అంద జేశారు. కుటుంబ సభ్యులు మాజీ మంత్రి జూపల్లికి కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ పరశురాములు, హర్షవర్ధన్‌గౌడ్, శ్రీనివాసులు, మౌలాలి, బాలయ్య బాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



29న వందపడకల ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభోత్సవం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పట్టణంలో నిర్మించిన వందపడకల ప్రభుత్వ ఆస్పత్రిని 29న తెలంగా ణ ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా వైద్యఅధికారులు, రమేష్‌చంద్ర, సుధాకర్‌లాల్ గురు వారం ఆస్పత్రిని సందర్శించారు. నూత నంగా ప్రారంభం కాబోతున్న వంద పడకల ఆస్పత్రిని వైద్య అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండి శరవే గంగా పనులు జరిగేలా చూస్తున్నారు. అందుకు సంబంధించిన వైద్యులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సూపరింటెంట్ ప్రభు, ఆర్ఎంవో కృష్ణనాయక్, జిల్లా ఉపవైద్యాధికారి తారాసింగ్, డివిజన్ ఉపమలేరియా అధికారి అశోక్ ప్రసాద్, ఫార్మసిస్టు రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి

పిలువకపోవడం సరికాదు

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాలనరసింహ

నవతెలంగాణ- కందనూలు

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ గిరిజన మహిళ దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి పిలవకుండా అవమానానికి గురిచేయడం సరైంది కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనరసింహ విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో దేశ ప్రథమ పౌరుడికి పార్లమెంట్ ప్రారంభించే అర్హత ఉంటుందని ధిక్కరించి ప్రధాని మోదీ నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక మహిళ గిరిజన బిడ్డ రాష్ట్రపతిని అవమానించడం చాలా దారుణమన్నారు. మన తెలంగాణ అమరజీవి కమ్యూనిస్టు యోధుడు తెలంగాణ రైతాంగ స్థాయితో పోరాట నాయకుడు రావి నారాయణరెడ్డికి ఆనాడు మన నల్లగొండ పార్లమెంట్ నుంచి భారత ప్రధాని నెహ్రూ కన్నా ఎక్కువ మెజార్టీ రావడంతో ఆనాడు నెహ్రూ మన తెలుగువాడు తెలంగాణకు చెందినవాడు రావి నారాయణరెడ్డితో ఇప్పటివరకు ఉన్న పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారు. కానీ నేడు మోదీ ప్రధాని అయ్యాక సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప ప్రజాస్వామ్యానికి విలువను తెచ్చే ఏ కార్యక్రమం చేయడం



లేదన్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజా కార్మిక రైతు మహిళా దళిత గిరిజన మైనార్టీ వ్యతిరేక నిరుద్యోగ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి కాలం చెల్లిందని అది మన కర్ణాటక ఎన్నికల్లో రుజువైందన్నారు. కర్ణాటక ప్రజలు చూపిన స్ఫూర్తితో దేశ ప్రజలందరూ బీజేపీ ముక్తభారత్ని నిర్మించడానికి పెద్ద ఎత్తున ఉద్యమ స్ఫూర్తితో బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే సీపీఐ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 17 నుంచి మే 12 వరకు జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో బీజేపీ హటావో దేశ్కో బచావో అని సీపీఐ యాత్ర ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని నిర్వ హించిందన్నారు. వచ్చేనెల జూన్ 4న ప్రజానాగర్జన పేరుతో కొత్తగూడెంలో సీపీఐ భారీ బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్ ఆనంద్, కే కేశవగౌడ్, ఈ నరసింహ, ఇందిరా, పి విజయడు, కృష్ణాజి, మర్యాద వెంకటయ్య, బండి లక్ష్మీపతి, రవి, రవీం దర్, కేశవ్, శంకర్‌గౌడ్, తుమ్మల శివుడు, కిరణ్ కుమార్, శివశంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవ తెలంగాణ -కందనూలు

పాలమూరు జిల్లాకు సాగునీటి ప్రాజెక్టు అయినా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తిచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జాన్‌వెస్లీ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. గురువారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్లక్ష్యానికి గురవుతున్నదని, ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 45 వేల కోట్లతో ప్రారంభించిన ఈ పథకానికి సరైన నిధులు కేటాయించకపోవడం చేత పనులు వేగవంతం కావడంలేదన్నారు. వట్టెం రిజర్వాయర్ పనులు కనీసం 50శాతం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పంప్ హౌస్‌లు నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లాలో అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతంలో ఉన్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. నిబంధనల



పేరుతో చాలామందిని తొలగించే ప్రయత్నం చేస్తున్న దని, ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సభ్యులు ఆర్ శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా కమిటీసభ్యులు ఎం శ్రీనివాస్, నరసింహ, మల్లేష్, నిర్మల, బాల స్వామి, కాశన్న, అశోక్, దశరథం పాల్గొన్నారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి..

• మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ -కందనూలు

రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి అక్రమాలను మాఫియా దోపిడిని ఎండగటుతూ ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా సమస్యలను అధ్యయనం చేసేందుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కొనసాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మరికల్ గ్రామంలో పాదయాత్ర శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు చేరుకుంటుందని ఈ సందర్భంగా పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ మరియు ఎంపీలు ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు రాజకీయ లబ్ధిపై ఉన్న దృష్టి ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలపై లేదని మండిపడ్డారు. కులవృత్తులకే ప్రజలను పరిమితం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని గొల్ల కురుమ యాదవులను ఆదుకోవడం లేదని మునుగోడు ఉప ఎన్నికలలో ఫలితాలు వచ్చిన వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఇచ్చిన హామీ సంవత్సరం అవుతున్నా ఎందుకు అమలు చేయ లేదని నిలదీశారు. 9 సంవత్సరాల కేసీఆర్ దుర్మార్గపు పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఉద్యోగులను సైతం వేధింపులకు గురి చేస్తున్నారని ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు కాలేశ్వరం ప్రాజెక్టుపై పొగడ్తలు కాదు స్వయంగా వస్తే జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాదారాలతో సహా నిరూపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు అర్థం రవి, కోటయ్య, పాండు, బాలాగౌడ్, సుల్తాన్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

• ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో దయ ప్రయాసలకు వచ్చి తమ పిల్లలు ఉన్నత శిఖరాలను ఎదగాలనే ఆశతో తమ పిల్లలను చదివిస్తారని ప్రతి విద్యార్థి శ్రద్ధతో చది తే ఉన్నత శిఖరాలకు వెతుకుతారని దానికి ఉదాహరణ ఎంసెట్లో ర్యాంకు సాధించిన సాత్వికయ్యే ఉదాహరణ అని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన సోమిశెట్టిరాధిక రాజశేఖర్ పుత్రిక సాత్విక ఎంసెట్ 2500 సాధించిందని తెలిసి ఆయన స్వయంగా ఇంటికి వెళ్లి అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని అందుకోసం ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ పెట్టి చదివితే సాత్విక లాగా ర్యాంకులు సాధించవచ్చని ఆయన అన్నారు. ర్యాంకులు సాధించడంతో తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిన వారవుతారని, తల్లిదండ్రులు గర్వపడతారని ఆయన అన్నారు. ఆయనతోపాటు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్టరాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మేకల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ మాఫియా నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

• బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్

నవతెలంగాణ- బిజినేపల్లి

డ్రగ్స్ మాఫియా నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అక్రమ డ్రగ్స్ దందా నడపటం దుర్మార్గమని విమర్శించారు. పేదల, యువత ప్రాణాలతో చెలగాటం ఆడటం బీఆర్ఎస్ పార్టీకి అలవాటేనని దుయ్యబట్టారు. ఎన్నో రోజుల నుంచి అక్రమ డ్రగ్స్ దందా నడుస్తుంటే, ప్రభుత్వ ఇంటలిజెన్స్ వర్గాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ లో బీహార్ ఆటవిక పాలన కొనసాగుతుందని ఆరోపించారు. డ్రగ్స్ దందా వెనుక స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల హస్తం ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ లో కులానికి ఒక న్యాయం ఉండటం సిగ్గుచేటు అనీ గర్జించారు. కోళ్ల షెడ్డు రెడ్డి కులం వ్యక్తిది కాబట్టే, దర్యాప్తు నెమ్మదిస్తుందని తెలిపారు. కోళ్లషెడ్డు బహుజన కులాలకు చెందిన వ్యక్తులది ఐతే, ప్రభుత్వ యంత్రాంగం ఇలానే వ్యవహరించేదేనా అని నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే ఎంజేఆర్, ఎక్సైజ్ శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ చాలా రోజుల నుంచి




కల్తీ మాఫియా గురించి మొత్తుకుంటున్నా, అధికారులు పట్టించు కున్న పాపాన పోలేదని అన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్‌ను సస్పెండ్ చేయాలని, కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి అంతటి నాగన్న, వనపర్తి జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, మండల అధ్యక్షుడు పీ. రామచందర్, నాయకులు బాలనాగులు, మల్లేష్, రాములు, ప్రసాద్, పరుశరాము, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

• గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల కేంద్రంలో ముక్కిడి గుండంలో గతనెల రోజుల నుంచి రైతుల నుంచి ప్రభుత్వం వరిధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికారులు రైతులకు ఇబ్బంది పెడుతున్నారు. నెలరోజుల నుంచి మండుతున్న ఎండల్లో వరిపంట బాగా ఎండిపోయినప్పటికీ మ్యాచర్ రావడంలేదని తాలు తవుడు సాకుతో గింజలు ఎక్కువగా ఉన్నాయని, 40కేజీల సంచికిగాను రెండు కిలోల నుంచి మూ డు కిలోల వరకు తరుగు తీస్తున్నారని రైతులు వాపోతున్నారు. వేలల్లో పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే ప్రభుత్వం గిట్టుబాటు ధర లేక మార్కెట్లో తెస్తే సొసైటీ అధికారులు రైస్‌మిల్ అసోసియేషన్ వారు కుమ్మక్కై పండించిన ధాన్యంలో దోపిడీ చేస్తున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులు పంటలు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సఖి, దేవి, భోగి, లాలి, శంకర్ నాయక్, రాముడు, లక్ష్మణ్‌నాయక్, మంత్రు నాయక్, రైతులు పాల్గొన్నారు.



ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించేది లేదు



నవతెలంగాణ-కోడేరు

ఆత్మగౌరవం దెబ్బతీస్తే సహించేది లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. కొందరు పనిగట్టుకొని విమర్శలు చేయడం తగదన్నారు. గుర్తింపు లేని పత్రికలను అడ్డుపెట్టుకొని సోషల్ మీడియా ద్వారా లేని పోని ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై తనపై చేసిన ఆరోపణలపై గుర్తింపులేని పత్రికల ద్వారా ఆరో పణలు మోపిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన గురువారం పోలీస్ స్టేషన్లో ఎస్సై శేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, రఘు వర్ధన్‌రెడ్డిపై వచ్చిన కథనాలపై ఆయన ఘాటుగా స్పందించారు. కొందరు కావాలని గుర్తింపు లేని పత్రికలు అడ్డుపెట్టుకొని లేనిపోని ఆరోపణలు చేసిన ఎలాంటి చర్చలకైనా సిద్ధమన్నారు. తప్పుడు కథనాలు ప్రచురించి మనోభావాలు దెబ్బతీసిన రిపోర్టర్లు బుద్ధారం నరహరి, శరణ్యరెడ్డిపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు ఆదికొమ్ము దానయ్య, యాపచెట్టులాలు, బాలపీరు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడి మృతి..



నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని తర్నికల్‌లో బుధవారం రాత్రి విషాధకరమైన సంఘటన చోటుచేసుకుంది. తల్లిదిన వారాల రోజే కొడుకు దుర్మరణం చెందిన సంఘటన కంటనీరు పెట్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బల్మూరి కృష్ణయ్య 52 బుధవారం రాత్రి తాటి చెట్టు ఎక్కి కల్లు దొబ్బుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటీవల కృష్ణయ్య తల్లి మృతి చెందడంతో బుధవారం దిన వారాలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు బంధువులతో సంతోషంగా గడిపిన ఆయన రాత్రి 9 గంటల ప్రాంతంలో తాటి చెట్టు ఎక్కికల్లు దొబ్బుతుండగా ప్రమాదం జరిగింది. ఈ సంఘటనపై కల్వకుర్తి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వచ్చేనెల 31న వాహనాల వేలం

నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర, మూడు ఫోర్‌వీలర్ వాహనాలకు వచ్చేనెల 31న వేలం నిర్వహించబడునని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ద్విచక్ర వాహనాలకు 5 వేలు, త్రీ, ఫోర్ వీలర్ వాహనాలకు 20 వేల రూపాయల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని, వేలంలో వాహనాలు దక్కని వారికి ధరావత్ డబ్బులను తిరిగి చెల్లించబడునని ఆయన తెలిపారు. ఈ వేలం ఉన్నతాధికారుల సమక్షంలో అబ్కారి శాఖ కార్యాలయం అచ్చంపేట ఆవరణలో నిర్వహించబడునని తెలిపారు.

నూతన కార్యాలయం నుంచి ఆర్టీఏ సేవలు

• జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రి స్వామి

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా రవాణా శాఖ కార్యాల యాన్ని మల్కాపూర్ గేట్(తాడూ రు) సమీపంలో నిర్మించిన సొంత భవనంలోకి ఆర్టీఏ సేవలను నూతన కార్యాల యానికి మార్చు తున్నట్లు జిల్లా రవాణా శాఖఅధికారి ఎర్రి స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీఏ సేవలు వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు ఈ నెల 26నుంచి రవాణా శాఖకు సంబంధించిన అన్నిరకాల సేవలు ప్రారంభంలోకి రానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు మార్పులను గమనించి శుక్రవారం నుంచి అన్ని రవాణ సేవలను మాల్కాపూర్ గేట్ నూతన కార్యాలయం నుంచి వినియోగించుకోవాలని జిల్లా ఆర్టీఏ అధికారి ఎర్రి స్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ- కందనూలు



జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలో పే అండ్ అకౌంట్స్‌లో ఉద్యోగం నిర్వ హిస్తున్న బి రంజిత్ కుమార్ (30) ఆరోగ్య కారణాలతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని జర్నల్ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వీరికి భార్య స్వాతి ఇద్దరు కుమారులు ఉన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

నవ తెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన బాలపీరు (32) అనే యువకుడు గురువారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఎస్‌పీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాలపీరు అకస్మాత్తుగా గుండెపోటుకు గురైమృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఊట్కూర్ : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాత పల్లి గ్రామానికి చెందిన నాలుగు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారంగా మారకుండా షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , బిజ్వార్ సర్పంచ్ సావిత్రమ్మ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డిలతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

బసపురంలో కంటివెలుగు ప్రారంభం



గట్టు : మండలంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. గురువారం మండలంలోని బసపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ జములమ్మ ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు వినియోగించుకొని లబ్ధిపొందాలన్నారు.అలూర్, బాల్గేర, బస్వాపురంలో 398మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 26 మందికి అద్దాలు, 31 మందికి ఆర్డర్ గ్లాసుల కోసం పంపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలూర్‌నందు డాక్టర్ తిమ్మప్ప ఏఎన్ఎం నర్మద మరియు ఆశాలు పాల్గొన్నారు. బల్గేర్ లో సాయి చరణ్, స్వర్ణలత, సూపర్ వైజర్,ఏఎన్ఎం కేజియ మరియు బసాపురం లో డాక్టర్ సమీరా, కౌసర్, బాలమ్మ సూపర్ వైజర్ భారతి, రావెల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం



గట్టు : మండలంలోని అంతంపల్లి గ్రామంలోని వాల్మీకి మహర్షి గుడి నిర్మాణం కోసం గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బల్గేరా సర్పంచ్ హనుమంతు నాయుడు లక్ష నూట పదహారు రూపాయలు అందజేశారు. ఆయనతో పాటు అంతంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను పరిశీలించిన ఎంపీడీవో



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపును ఎంపీడీవో కాళప్ప గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సమ్మర్ క్యాంప్ ఏ విధంగా కొనసాగుతుందని.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. బోర్డుపై పిల్లలతో రాయించి చదివించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. సమ్మర్ క్యాంప్ కొనసాగించాలని సూచించారు. సమ్మర్ క్యాంప్‌లో దాదాపు 36 మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమంగళ , సమ్మర్ క్యాంప్ వాలంటర్‌తో పాటు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.


ఇన్వెస్టిగేషన్ వర్టికల్‌లో ఎస్ఐకి రివార్డు



మగనూర్ : మాగనూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేందర్‌కి ఇన్వెస్టిగేషన్ వర్టికల్‌లో రివార్డు అందుకున్నారు. గురువారం ప్రకటించిన రివార్డు మేళాలో మాగనూరు పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సై ఇన్వెస్టిగేషన్ వర్టికల్లో కేసులను త్వరితగతిన పరిశోధన పూర్తిచేసి కోర్టులలో చార్జ్ సీటు దాఖలు చేసిబాధితులకు సత్వర న్యాయం చేకూర్చినందుకు నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో రివార్డ్ అందుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా ఏఎస్ఐ మన్ననేకి సెక్షన్ ఇంచార్జ్ వర్టికల్లో బ్లూ కోర్టు,పెట్రో కార్, రిసెప్షన్‌అధికారుల పనితీరును మెరుగుపరిచినందుకు రివార్డ్ అందుకున్నట్లు తెలిపారు.మాగనూరు ఎస్సై, ఏఎస్ఐలను మక్తల్ సీఐ సీతయ్య, పోలీస్‌స్టేషన్ సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో రేవులపల్లి గ్రామస్తుల చేరిక

ధరూర్: మండలంలోని రేవులపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, యువకులు నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో గురువారం చేరారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిన చంద్రన్న,వెంకటన్న తిరుపతయ్య,అయ్యన్న, కటిక హరీష్, గంగావతి అయ్యన్న,వెంకటన్న, ఆంజ నేయులు, జయరాములు, రాముడు ఆంజనేయులు, కటిక గోవిందు, కటిక అనిల్, పవన్,కె.అనిల్, మధుబాబులను గొంగళ్ల రంజిత్ కుమార్ ఆహ్వానించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిన వారిని గొంగళ్ల రంజిత్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేవులపల్లి గ్రామస్తులు గొంగళ్లకి బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుంటుందన్నారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారానికై నూతన నాయకత్వానికి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



అంకితాభావంతో విధులు నిర్వహించాలి : అదనపు ఎస్పీ



నారాయణపేట టౌన్ : అంకితాభావంతో విధులు నిర్వహించాలని అదనపు ఎస్పీ నాగేంద్రుడు పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏప్రిల్ నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి కేపీఐ రివార్డ్స్(జీఎస్‌ఈ) అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఫంక్షనల్ వర్టికల్ వారీగా పోటీపడి విధులు నిర్వర్తించి రివార్డులు, అవార్డులు పొందా లని సూచించారు. వర్టికల్స్ వారీగా పనితీరును ఎప్పటికప్పుడు మెరుగు పర్చుకుంటూ ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో పోటీపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కే. సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎస్సైలు నరేందర్, శ్రీనివాసులు రివార్డ్స్ పొందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి : డీఎంహెచ్ఓ

ధరూరు: గద్వాల్: ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో భాగంగా బాలింతలు, ఇంటి యజమానులకు, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం ఆవశ్యకత అవగాహన కల్పించాలని డీఎంహెచ్వో సూచించారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఆస్పత్రిలో ఐ డీ సీ ఎఫ్-2023 ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ను గురువారం నుంచి 08.6.2023 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త , ఆశా కార్యకర్త 0-5 సంవత్సరంలోపున్న చిన్నారుల ఇంటికి వెళ్లి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్, జింక్ టాబ్లెట్స్ అందించనున్నట్లు తెలిపారు.ఐదేళ్లలోపు పిల్లలకు డయేరియా వల్ల వచ్చే మరణాలను నివారించేందుకు ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. బాలింతలకు, పిల్లలకు పాలిచ్చే విధానము, ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేయు విధానం , ఓ ఆర్ ఎస్, ద్రావణం వాడు విధానం, జింక్ టాబ్లెట్స్, పిల్లవానికి వయసు ఆధారంగా ఇచ్చే విధానంపై అవగాహన కల్పించాలని కోరారు. హై రిస్క్ ప్రాంతాలైన, అర్బన్ స్లమ్స్, కన్స్ట్రక్షన్ ఏరియాస్, మరియు ఇటుక బట్టీలు ,చేపలు పట్టే ప్రాంతాలు ,వలస ప్రాంతాలు ఖచ్చితంగా ఆశా , ఆరోగ్య కార్యకర్తలు సందర్శించాలన్నారు. 9 నెలలు నుంచి ఐదు సంవత్సరాలలో, పిల్లలకు ఒక డోసు విటమిన్ -ఏ ద్రావణాన్ని కూడా ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు.ఐదు సంవత్సరాలలో పిల్లలు ఎవరైనా వ్యాధి నిరోధక టీకాలు వేసుకొని ఉండకపోయినట్లు గుర్తిస్తే , అటువంటి డ్రాప్ అవుట్ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు బుధవారం లేదా శనివారము ఇవ్వాలన్నారు. అనంతరం డీఎంహెచ్వో చిన్న పిల్లల వార్డును సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ , ఆర్ఓఎం డాక్టర్ వృషాలి, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ స్రవంతి,డాక్టర్ సౌమ్య, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ కె. మధుసూదన్ రెడ్డి, పీ .ఇందిర , భారతి శ్రీనివాసులు , అలివేలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేట టౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం దామరగిద్ద మండలకేంద్రంలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడంతో కూలీలకు నెలలు గడుస్తున్న కూలీ డబ్బులు రావడం లేదని అన్నారు. దామరగిద్దలో కొంత మంది కూలీలకు తొమ్మిది వారాలుగా బిల్లులు రాకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టంలో కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వాలని ఉన్న అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఉపాధిహామీ పథకంను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. కూలీలు ఐక్యంగాపోరాడి చట్టాన్ని రక్షించుకోవాలని అ న్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార,పారా, గంప ఇవ్వాలని, పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, గ్రామాధ్యక్షులు జీ. వెంకటప్ప, బుగ్గప్ప, హన్మంతు, శశిరేఖ, కాషమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు గద్వాల్ పట్టణ ఎస్సై రామస్వామి అధ్వర్యంలో చేనిగోని పల్లి గ్రామంలో గురువారం షి టీమ్, పోలీస్ కళాబృందం, బరోసా టీమ్‌లు ప్రజలు, యువ కులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ రహదారులపై వాహనదారులు ప్రయా ణిస్తున్న ప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సైన్ బోర్డ్‌ను గమనిస్తూ వెళ్లాలని అన్నారు. రోడ్డు నిబం ధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. వాహనదారులు పరిమిత వేగంలో వెళ్లాలని, ద్వి చక్ర వాహన దారులు ఎల్మెంట్ ధరించాలని, కార్లలో ప్రయణి స్తున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. రోడ్డు క్రాస్ చేసే సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహ రించాలని అన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వచ్చినపుడు అప్రమత్తంగా ఉండా లన్నారు. ఎవరైనా బాధితులు సైబర్ నేరం నకు గురైన వెం టనే 1930కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.గ్రామంలో ఎవరైనా అపరి చిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసువారి డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాలపై కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఎవరైన మొబైల్స్‌ను పో గొట్టుకు న్నప్పుడు సీ ఈ ఐ ఆర్ అప్లికేషన్ సద్విని యోగంపై తెలిపారు. షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఎవరైనా మహిళలు, విద్యార్థినులు వేధిం పులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 లేదా 799313139 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వారిపై చట్టప్ర కారం చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచు తామని అన్నారు. భరోసా సిబ్బంది మాట్లాడుతూ మైనర్ బాలికలను లైంగికంగా వేదిస్తే ఫోక్సో కేసుల నమోదు, నిందితులకు జరిగే దుష్ప లితాలు, బాధిత మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవలపై వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానస్టేబుల్ రాదమ్మ, షీ టీమ్, కళా బృందం సభ్యులు, కృష్ణ, రామాం జనేయులు,రాంరెడ్డి, శేషన్న, భరోసా సిబ్బంది శివాని, పోలీస్‌సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

- శిథిలావస్థలో జూరాల కుడికాలువ వంతెన
- బిక్కు బిక్కు మంటూ ప్రజలు
- వంతెనకు మరమ్మతులు చేయాలని జనం వేడుకోలు



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం రోడ్డు పాత హౌసింగ్ బోర్డ్ దగ్గర జూరాల కుడి కాలువ వంతెన శిథిలావస్థకు చేరింది. అటుగా వెళ్లే వాహనదారులు , పట్టణ ప్రజలు అటుగా వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటున్నారు. కాలువ బ్రిడ్జీ పనులు దాదాపు సంవత్సరం కావస్తున్న ఇంతవరకు పూర్తికాని వంతెన. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి నూతనంగా ఏర్పాటు చేస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించి ఆ కెనాల్ బ్రిడ్జీ పనులను వర్షాకాలం రాకముందే పూర్తి చేస్తే బాగుంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గుత్తి చర్చి ప్రపంచంలోనే ప్రజాధరణ పొందింది

- సువార్త మహాసభల్లో గద్వాల ఎమ్మెల్యే



ధరూరు : బైబిల్ మిషన్ గుత్తి చర్చి ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన అతి పెద్ద ప్రార్థన మందిరంగా.. వరల్డ్ బుక్ అఫ్ రికార్డు పొందడం జరిగిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా గుత్తి ప్రార్థన మందిరం స్థాపించి 31సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహించిన మూడు రోజుల బైబిల్ మిషన్ మహిమ సువార్త మహాసభలకు ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుత్తి ప్రార్థన మందిరం స్థాపించి 31సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్ కృషితో చర్చి అభివృద్ధి , ఆయన సేవలు, ప్రార్థనలు ప్రజలకు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు గుత్తి చర్చి పాస్టర్ అద్భుత కుమార్‌ను గద్వాల ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించిఘనంగా సన్మానించారు. పాస్టర్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ , కౌన్సిలర్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, ప్రవీణ్, విజయ్, కాశీంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాయికోడ్ విద్యార్థిని ప్రతిభ





నర్వ : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 22,23 తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ మహిళా క్రీడల్లో అనమాన క్రీడా నైపుణ్యత ప్రదర్శించి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు మక్తల్ నియోజకవర్గం నుంచి విద్యార్థులు ఎంపికైనట్లు మక్తల్ ఎంపీడీవో శ్రీధర్ , విశ్రాంత పీఈటీ బీ గోపాలం గురువారం తెలిపారు. ఈ క్రీడలలో నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన కందుకూరి సంధ్య క్రీడల్లో నైపుణ్యతను ప్రదర్శించి జిల్లా జట్టులో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్‌ను, సర్టిఫికెట్ను జిల్లా అధికారుల చేతులమీదుగా అందుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు నారాయణపేట జిల్లా జట్టుకుఎంపికైన మహిళలు ఈ నెల 28 నుంచి 30 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ శుభ సందర్భంగా తోటి విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,సంధ్య తల్లిదండ్రులు కందుకూరి శ్రీనివాసులు, సంధ్య, సువర్ణ, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు ఇంకా ఎన్నో క్రీడల్లో గెలుపొంది జాతీయస్థాయిలో గ్రామానికి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ధరూరు : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌లను గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. సందర్భంగా నూతన జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని ఎమ్మె ల్యే, మున్సిపల్ చైర్మన్‌లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు హౌసింగ్ సోసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు, సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



ఊట్కూర్ :సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బిజ్వార్‌లో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్నా ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి , అరవింద్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : జోగులాబ గద్వాల గద్వాల పట్టణం స్టార్ ఈవెంట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పంచాయతీ సెక్రటరీ ఎ.నాగరాజు ద్వితీయ పుత్రిక స్వాతి వెడ్స్ ప్రశాంత్‌ల వివాహనికి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు , జిల్లా కార్యదర్శి లవన్న, గద్వాల మండల సమన్వయ కర్త శ్రీనివాస్ యాదవ్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, వెంకట్రాములు, గోపాల్, అంజి, మునెప్ప, మీసాల కిష్టన్న, లక్ష్మన్న ,చిన్న రాముడు, జగదీశ్, వెంకటేశ్, భూపతి నాయుడు ,దొడ్డన్న, గోపాల్, మన్నెప్ప తదితరులు పాల్గొన్నారు.

